వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

- నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి
- కలెక్టర్ బీ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్, జూలై 5: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలోని ఫారెస్ట్ ఏరియాలో శుక్రవారం ఆయన వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో 45 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఫారెస్ట్ ప్రాంతంలో వెయ్యి మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఇంతకు ముందు ఐదు లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఆగస్టులో టార్గెట్ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వన మహోత్సవంలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేశామన్నారు. ఇప్పటికే అటవీ శాఖ, పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రఘువరన్, ఆర్డీవో మధుసూదన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్లెడ గ్రామంలో మొక్క నాటుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

మహిళా శక్తి కుట్టు కేంద్రం ప్రారంభం

జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక ప్రగతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కుట్టు కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూనిఫాం సకాలంలో ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు, జిల్లా ఉపాధిహామీ అదనపు సంచాలకుడు మదన్‌మోహన్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, పీఏసీఎస్ చైర్మన్ సందీప్ రావు, ఏపీఎం గంగాధర్, సీసీ, వీవోఏలు, వీవో అధ్యక్షురాళ్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు పునరంకితమవుతాం

- ఐదేళ్ల పాలనలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జూలై 5: పదవీ లేకున్నా అంతకు మించిన రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం అవుతామని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె జడ్పీ మాజీ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు పాలన చేరువ చేయాలనే తలంపుతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. జగిత్యాల జడ్పీ తొలి చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు రాజకీయ జీవితం అందించిన జిల్లా ప్రజలు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన ఐదేళ్ల పదవీ కాలంలో తోడ్పాటును అందించిన జడ్పీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, జడ్పీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మహేశ్, రామోహన్ రావు, భారతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- ఆగస్టు 15లోగా ఒకే విడుతలో పంటరుణ మాఫీ
- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- పెగడపల్లి మండలం లింగాపూర్‌లో వన మహోత్సవం ప్రారంభం

పెగడపల్లి, జూలై 5: వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలు నాటి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి పంట రుణ మాఫీకి కట్టుబడి ఉన్నారని, ఆగస్టు 15 లోగా ఒకే విడుతలో మాఫీ చేస్తారని స్పష్టం చేశారు. ఈ లోగా రైతులు పంట రుణం చెల్లించవద్దన్నారు. అప్పు చెల్లింపు కోసం సహకార సంఘాలు, బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఆరవల్లిలోని నాయకురాలి ఆలయం, సుద్దపల్లి బ్రహ్మంగారి ఆలయం, లింగాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో విప్ లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఏపీఎం సమత, ఏపీవో అనిల్, మాజీ ఎంపీటీసీ శోభ, నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, తిరుపతి, రాంచంద్రం, నవీన్, అనిల్, స్వామి, శ్రీనివాస్, కిషన్, ఈజీఎస్ ఈసీ రమాపతి, టీఏ రాజేశం, కార్యదర్శి లావణ్య, ఎఫ్ఏ రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెగడపల్లి: లింగాపూర్‌లో మొక్క నాటుతున్న విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, తదితరులు

గొల్లపల్లిలో..

గొల్లపల్లి, జూన్ 5: వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాటిన మొక్కలను సంరక్షిస్తేనే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి కంటికి రెప్పలా కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయిబాబా, తహసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీవో రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్యనారాయణ, గంగాధర్, నాయకులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, మహేశ్, బుచ్చి రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం

మేడిపల్లి, జూలై 5: రెడ్డి సంఘం మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి రాజిరెడ్డి, కోశాధికారిగా కాలగిరి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా ఏనుగు రమేశ్ రెడ్డి, అన్నాడి జలపతిరెడ్డి, ఏనుగు నర్సింహారెడ్డి, కాటిపల్లి దశరథరెడ్డి, అక్కిరెడ్డి తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు.

స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు

జగిత్యాల రూరల్, జూలై 5: ఎస్‌బీఐ ఏడీబీ జగిత్యాల బ్రాంచ్ పరిధిలోని స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇస్తామని ఎస్‌బీఐ ఏడీబీ చీఫ్ మేనేజర్ మహేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని బ్యాంక్‌లో శుక్రవారం ఆయన ఐకేపీ, మెప్మా సిబ్బందితో సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 20 కోట్ల లింకేజీ రుణాలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంక్ అధికారులు శర్మ, వెంకటేశ్వర్లు, ఏపీఎం గంగాధర్, మెప్మా టీఎంసీ రజిత, సీసీలు, బ్రాంచ్ పరిధిలోని వీవోఏలు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై విచారణ చేపట్టాలి

- పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పగించాలి • ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జూలై 5: నీట్ ప్రశ్నాపత్రం లీక్ చేసిన దోషులకు శిక్ష పడాలంటే సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీహార్‌లో ఒకే గదిలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720/720 మార్కులు రావడంతో ప్రశ్నపత్రం లీక్‌పై అనుమానాలు తలెత్తాయని పేర్కొన్నారు. పారదర్శకంగా పరీక్ష నిర్వహణ కోసం ఓ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో ఇప్పుడు నిర్వహిస్తున్న వైద్య విద్య పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించాలని సూచించారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, కొత్త మోహన్, బండ శంకర్, గుంటి జగదీశ్వర్, దుర్గయ్య, రాధాకిషన్ రావు, బొల్లి శేఖర్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కథలాపూర్, జూలై 5: కథలాపూర్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయం, మండల గిరిజన సంఘ భవన నిర్మాణానికి 5 గుంటల స్థలం కేటాయించాలని తహసీల్దార్ ముంతాజిబొద్దీన్‌కు మండల గిరిజన సంఘం నాయకులు శుక్రవారం వినతి ప్రతం ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండలాధ్యక్షుడు గుగులోతు రవి నాయక్, నాయకులు ప్రకాశ్‌నాయక్, దేవదాస్, రాంసింగ్, పరమేశ్, లోక్యానాయక్, హర్సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

మేడిపల్లి, జూలై 5: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదివిన కే వైష్ణవి, సీహెచ్ సంజన, హన్సిక బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. విద్యార్థులను శుక్రవారం ప్రిన్సిపాల్ రాజేందర్ శాలువాలతో సన్మానించి, అభినందించారు. అలాగే, కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 965 మార్కులు సాధించిన మహిత, మొదటి సంవత్సరంలో 458 మార్కులు సాధించిన దివ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

కోరుట్ల, జూలై 5: పట్టణ శివారులోని సంగెం–నాగులపేట రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్‌రెడ్డి (62) ద్విచక్ర వాహనంపై కోరుట్లకు వెళ్తున్నాడు. పట్టణ శివారులోకి వెళ్లగానే ట్రాక్టర్ ఢీకొట్టడంతో మోహన్‌రెడ్డికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మోహన్‌రెడ్డి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ

రాయికల్, జూలై 5: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ సాధ్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని వడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సీజనల్ వ్యాధుల నివారణ, ప్రత్యామ్నాయ చర్యలు, తదితర అంశాలపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. లోక్యనాయక్, మంగ్యనాయక్ తండాలను పరిశీలించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి కస్తూరి సతీశ్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సత్కారం

వెల్గటూర్, జూలై 5: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కునమల్ల లక్ష్మి, మాజీ ఎంపీటీసీలను ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో జక్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గాజుల మల్లేశం, రాజేశ్వరి–సత్యం, లక్కాకుల రాణి–శ్రీనివాస్, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, తహసీల్దార్ ఆర్ శేఖర్, మెడికల్ ఆఫీసర్లు శ్రావణ్‌కుమార్, శ్రీప్రియ, ఏపీఎం అనిల్, ఏపీవో చంద్రకళ, అధికారులు సూర్యరావు, ప్రసాద్‌బాబు, సిబ్బంది స్వామి, శ్రీనివాస్, మల్లేశం, సంతోశ్, జనార్దన్, కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూలై 5: మండలంలోని యూసుఫ్‌నగర్ మాజీ ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక–సురేశ్‌గౌడ్‌ను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం సన్మానించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి గంగుల నరేశం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో వీడీసీ చైర్మన్ వెన్నెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రాజం, నాయకులు ముక్కెర లింబాద్రి, శ్రీనివాస్, రఘు, మహేశ్, సురేశ్, గంగాదర్, ఆనంద్, బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

స్వామి వివేకానంద వర్ధంతి

కోరుట్ల, జూలై 5: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద వర్ధంతి నిర్వహించారు. కల్లూరు రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కుందారపు మహేందర్, కార్యదర్శి శ్రీ గద్దె నరేందర్, కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డి, రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్, జోన్ చైర్మన్ ఆడెపు కమల, జిల్లా నాయకులు గుంటుక చంద్ర ప్రకాశ్, ఆడెపు మధు, వనపర్తి చంద్రమోహన్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణను అడ్డుకోవాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 5: గ్రామ శివారులో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని రామలచ్చక్కపేట గ్రామస్తులు కోరుతున్నారు. ఈమేరకు శుక్రవారం మెట్‌పల్లి రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. రామలచ్చక్కపేట శివారులోని చిన్న గుట్ట వెనుకాల ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు చెట్లను తొలగించి ఆక్రమణకు పాల్పడుతున్నారని విన్నవించారు.

నూతన చట్టాలపై వాహనదారులకు అవగాహన

కోరుట్ల, జూలై 5: పట్టణ వ్యాన్ యజమానుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వాహనదారులు, డ్రైవర్లకు నూతన చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ మాట్లాడుతూ, నూతన చట్టాలను అనుసరించి వాహన యజమానులు వాహన ధ్రువీకరణ పత్రాలు, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇక్కడ సంఘం సభ్యులు నరేశ్, బుచ్చయ్య, చాంద్, రమేశ్, తదితరులున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య

సారంగాపూర్, జూలై 5: మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన పీచు ప్రవళిక (36) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవళిక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రించగా ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని శుక్రవారం పోలీసులు పరిశీలించి, మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. కాగా, ప్రభుత్వ దవాఖానలో ప్రవళిక మృతదేహాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించి, ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. ప్రవళిక తల్లి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, జూలై 5: లయన్స్‌క్లబ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. మండలంలోని ముత్యంపేట గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాగా, శిబిరంలో సుమారు 115 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 60 మందిని కంటి శస్త్రచికిత్స కోసం బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు తెలిపారు. అనంతరం శిబిరం ఏర్పాటు చేయించిన దౌడె గంగనర్సయ్యను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, వైద్యుడు ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, నాయకులు నల్ల రాజన్న, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నల్ల బాపురెడ్డి, దౌడె గంగనర్సయ్య, వాకిటి భూమారెడ్డి, అల్లూరి మహేశ్‌రెడ్డి, గొల్లపల్లి రామాగౌడ్, కట్కం గంగారెడ్డి, వంతడ్పుల నర్సయ్య, బొల్లం పవన్, రాజేశ్వర్, సురక్ష, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కోరుట్ల రూరల్, జూలై 5: ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ సూచించారు. అయిలాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పలు కాలనీలను సందర్శించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇండ్ల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో నీరజ, మండల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమం

కథలాపూర్, జూలై 5: కథలాపూర్ మండలం సిరికొండలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమం నిర్వహించారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటా మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిరిమల్లె రాజశేఖర్, ప్రమోద్, కొడిపెల్లి అనిల్‌రెడ్డి, ముంజ వెంకటేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

ఇబ్రహీంపట్నం, జూలై 5: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో శుక్రవారం ఎస్సీ అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గుడుండా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 6 లీటర్ల గుడుంబా, 90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ, గుడుంబా తయారీ చేస్తే బైండోవర్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ రాథోడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

కథలాపూర్, జూలై 5: హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి బీజేవైఎం నాయకులు తరలివెళ్లకుండా మండలంలోని నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీసులు ఆయా గ్రామాల్లోకి వెళ్లి బీజేవైఎం నాయకుల గురించి ఆరా తీసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు కాసోజి ప్రతాప్, మామిడిపెల్లి ప్రవీణ్, ముంజ వెంకటేశ్ ఉన్నారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

మల్యాల, జూలై 5: మల్యాల మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో గల కల్లు మండవ వద్ద తేనెటీగలు దాడి చేయగా పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మ ఆలయం వద్ద ఓ ప్రైవేట్ ఆల్బమ్ చిత్రీకరణ భాగంగా శుక్రవారం షూటింగ్ నిర్వహించారు. షూటింగ్‌లో భాగంగా దూపం వేయడానికి ఓ రసాయన పదార్థాన్ని వేసి పొగ చూపేందుకు ప్రయత్నించగా పొగ దట్టంగా ఆవరించడంతో అక్కడే ఉన్న చెట్లకు గల తేనె తెట్టల నుంచి తేనెటీగలు లేచి దాడి చేశాయి. పలువురికి గాయాలు కాగా, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు.

పెగడపల్లి ఠాణాను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

పెగడపల్లి, జూలై 5: పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావు సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ జాడి రామకృష్ణ, ఏఎస్ఐ సత్తయ్య, సిబ్బంది రవీందర్, తిరుపతి, ఎల్లయ్య, సంపత్, వెంకటేశ్, సాగర్, రాజు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

కొడిమ్యాల, జూలై 5: దేశంలో విద్యావ్యవస్థను ప్రధాని మోడీ అభాసుపాలు చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఆవరణలో శుక్రవారం నీట్ స్కాంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు తాళ్ల దిలీప్, యాల్ల అభిషేక్ రెడ్డి, కోరెపు వెంకటేశ్, సమాంతుల శేఖర్, విక్రమ్‌గౌడ్, పడాల అభిలాష్, తాళ్ల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కొడిమ్యాల, జూలై 5: శనివారంపేట గ్రామానికి చెందిన బండారి నరేశ్‌ను ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా నాయకులు దుమాల గంగారాం, సురుగు శ్రీను(జగన్) శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్, కిషన్, సురేందర్, సందీప్, శేఖర్, రాజేందర్, మల్లేశం, అజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోరుట్ల, జూలై 5: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గా మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి రూ. 11,500 బాధిత మహిళకు అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీత, రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్‌కుమార్, జోన్ చైర్మన్ ఆడెపు కమల, వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, రుద్ర సుజాత, దాసరి స్వప్నారెడ్డి ఉన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్లపై అవగాహన కల్పించాలి

జగిత్యాల టౌన్, జూలై 5: జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించాలని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్లు వేసే విధానంపై ఎస్ఈఆర్‌టీ (హైదరాబాద్) వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈ నెల 6న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు టీ–సాట్ నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, టీఎస్ఎంఎస్ గురుకులాలు, మైనార్టీ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించి నామినేషన్లు చేయించేలా చూడాలని కోరారు.

చిన్ననాటి మిత్రుల ఔదార్యం

వెల్గటూర్, జూలై 5: వెల్గటూర్ జడ్పీ ఉన్నత పాఠశాల 2008–09 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన స్నేహితురాలి భర్త ఇటీవల మృతి చెందారు. కాగా, తోటి మిత్రులు రూ. 35 వేలు జమచేసి స్నేహితురాలి కూతురు